

స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌లో ప్లాస్టిక్

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టేందుకు ఓవైపు నగర పాలక సంస్థ తనిఖీలు చేపడుతుండగా.. మరోవైపు అదే నగరపాలక సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌లో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను వాడుతుండడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల దుకాణాలు, హోటళ్లను తనిఖీ చేసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడుతున్నందుకు అధికారులు జరిమానా విధించారు కూడా. కాని నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఫుడ్ ఫెస్ట్‌లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడుతున్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. పైగా ఈ ఫొటోలు శానిటేషన్ విభాగం అధికారిక ఎక్స్‌లో పోస్ట్ చేసినవి కావడం కొసమెరుపు.



పోచమ్మ బోనాలు

కరీంనగర్: మార్కండేయనగర్ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మార్కండేయనగర్, రాంనగర్, ప్రగతినగర్, సప్తగిరికాలనీలోని విశ్వ బ్రాహ్మణ కుల బాంధవులు పోచమ్మ తల్లికి డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి బోనాలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వేణుగోపాలచారి, లక్ష్మయ్య, శ్రీనివాస చారి, కళికోట శ్రీనివాస్, శివప్రసాద్, శ్రీనివాస్, ఆంజనేయులు, కళాధర్, ఆనందం, రామస్వామి, శ్రీనివాస్, రాంప్రసాద్, దీక్షిత్‌చారి, దీపక్‌చారి తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ కార్పొరేషన్: నగరపాలక సంస్థ 9వ డివిజన్ పరిధిలోని అలకాపురికాలనీలో డ్రైనేజీలు అధ్వానంగా మారాయి. డ్రైనేజీల్లో సిల్ట్ తీయకపోవడంతో డ్రైనేజీలు సక్రమంగా లేనిచోట, రోడ్లపైనే మురుగు నీళ్లు నిలుస్తున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశముండగా.. డ్రైనేజీల నిర్వహణ లోపంతో పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోంది. మెయిన్ రోడ్డుకు సమీపంలోని సిమెంట్ పైపుల ఫ్యాక్టరీ సమీపంలోని డ్రైనేజీలో సిల్ట్ భారీగా పేరుకుపోయింది. దీంతో పరిసర ప్రాంత వాసులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముంది. నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని డ్రైనేజీల్లో పేరుకుపోతున్న సిల్ట్‌ను తొలగించాలి. డ్రైనేజీలు పూర్తిస్థాయిలో నిర్మించాలి.

– దుంపేటి రాము, అలకాపురికాలనీ

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వి.శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సెల్ నంబర్: 9849907550

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 94400 77555



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్‌రూరల్: చామన్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 1993–94 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులందరూ ఆదివారం పాఠశాల వేదికగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. 80 మంది ఒకేచోట కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. గురువులు వెంకటరావు, శ్రీధర్‌రావు, దామోదర్‌రావు, రామస్వామిని సన్మానించారు.

క్లుప్తంగా

ఉత్సాహంగా పాఠశాల కౌన్సిల్ ఎన్నికలు



ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థినులు

కరీంనగర్‌స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని మెహర్‌నగర్ వింద్యావ్యాలీ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థి కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను బ్యాలెట్ పేపర్లు, బాక్సులతో నిర్వహించగా.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల కౌన్సిల్ స్కూల్ లీడర్ 1, స్కూల్ లీడర్ 2, స్పోర్ట్స్ లీడర్, డిసిప్లేన్ లీడర్‌తోపాటు విద్యార్థుల వివిధ విభాగాల(హౌజెస్) లీడర్లను ఎన్నుకున్నారు. చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్ రావు మాట్లాడారు. ప్రిన్సిపాల్ జి.ప్రశాంత్ మొదటి ఓటేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

కార్యవర్గం ఎన్నిక



కార్యవర్గానికి సన్మానం

కరీంనగర్: మానేరు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ ప్రెసిడెంట్‌గా ముత్యం శంకర్‌గౌడ్, సెక్రటరీగా జిల్లా కృష్ణ, ట్రెజరర్‌గా సంద రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా వసీధర్‌రెడ్డి, దేవసాని సంపత్‌కుమార్, వరాల జగన్, జాయింట్ సెక్రటరీగా పెద్ది శరత్‌కుమార్ ఎన్నికయ్యారు. ప్రమాణ స్వీకారం చేశారు.

కృషి భవన్..

విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్ కృషి భవన్ ఉమ్మడి జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం కరీంనగర్‌లోని కృషి భవన్‌లో జరిగింది. 2025–2028 సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ చైర్మన్‌గా పనకంటి మురళీధర్‌రావు, అధ్యక్షుడిగా అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడిగా జె.కాంతారావు, కార్యదర్శిగా పేరం కొమురయ్య, కోశాధికారిగా ఎలగుందుల కొండయ్య, సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ సంజీవరెడ్డి, మజారుద్దీన్, కార్యవర్గ సభ్యులుగా రామయ్య, రత్నాకర్‌రావు, రవీంద్రరావు జె.కిరణ్మయి, ఆర్.శ్రీనివాస్, వి.వంశీకృష్ణ ఎన్నికయ్యారు.

గృహ నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం



నూతన కార్యవర్గం

కరీంనగర్: గృహ నిర్మాణ కార్మికులకు అండగా ఉంటామని జిల్లా గృహ నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్, ముఖ్య సలహాదారు, మాజీ మేయర్ వై.సునీల్‌రావు అన్నారు. ఆదివారం రేకుర్తిలోని పుష్పవల్లి గార్డెన్‌లో జరిగిన జిల్లా గృహ నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై మాట్లాడారు. న్యాయ సలహాదారు కిరణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు బి.మురళి, సలహాదారులు వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటరమణ, అధ్యక్షుడు బి.వెంచయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.బాబు, ఉప కార్యదర్శులు టి.శ్రీను, జి.పవన్, కోశాధికారి టి.శ్రీనివాస్, ఉప కోశాధికారి ఎం.సుబ్బారావు, కరీంనగర్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హస్తపురం నారాయణ, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు రాజయ్య, లిఫ్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజన్న, కార్యవర్గ సభ్యులు 250 మంది పాల్గొన్నారు.

మార్పు కోసం ముందడుగు వేయాలి



సర్టిఫికెట్లు అందుకున్న వారితో డాక్టర్లు రజినీదేవి, శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్: విద్యార్థులు మార్పు కోసం ముందంజ వేయాలని, సైకాలజీ శిక్షణలో చేతన సైకాలజీ లెర్నింగ్ సెంటర్ సేవలు ప్రశంసనీయమైనవని ఉమెన్స్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజినీదేవి అన్నారు. ఆదివారం ముకరంపురలోని అపూర్వ డిగ్రీ కళాశాలలో చేతన సైకాలజీ లెర్నింగ్ సెంటర్ వ్యవస్థాపకుడు డాక్టర్ అట్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిలింగ్ విద్యార్థుల సర్టిఫికెట్ వేడుకలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కౌన్సిలింగ్ సైకాలజీ అనేది కేవలం ఒక సబ్జెక్ట్ మాత్రమే కాదు.. ఇది మనిషి మనసును అర్థం చేసుకునే కళ అని అన్నారు. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు భవిష్యత్తులో వ్యక్తిగతంగానే కాక సమాజంలో కూడా మార్పు తీసుకొచ్చే మార్గదర్శులుగా ఎదగాలని, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచే బాధ్యత ఇప్పుడు మీ భుజాలపై ఉందన్నారు. డాక్టర్ అట్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉచిత సైకాలజీ కౌన్సిలింగ్ కోర్సులో 90 మంది నమోదు చేసుకోగా.. 37 మంది ఉత్తీర్ణులైనట్లు, వీరికి సర్టిఫికెట్లను అందజేశామన్నారు. చేతన సైకాలజీ లెర్నింగ్ సెంటర్ నిర్వహించిన కౌన్సిలింగ్ సైకాలజీ సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. సైకాలజీ విద్యార్థులు డాక్టర్ రజినీదేవిని శాలువాతో సత్కరించారు. దేశబోయిన దివ్యభారతి, చొప్పదండి హరిత, పస్ల భవాని, ఓరగంటి స్వప్న, మునిగంటి సతీశ్, సత్యానందం, పీక రాకేశ్, గుండాల రామకృష్ణ, నకిడి ప్రదీప్, వై.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీబాత్ వీక్షించిన ఈస్ట్ జోన్ బీజేపీ శ్రేణులు



కరీంనగర్‌టౌన్: ప్రధాని మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం కరీంనగర్ ఈస్ట్ జోన్ బీజేపీ శ్రేణులు ఓ ఫంక్షన్ హాల్‌లో వీక్షించారు. పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు మాట్లాడుతూ.. భద్రాచలం మహిళలు మిల్లెట్లతో బిస్కెట్లు తయారు చేస్తున్నారని, అవి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని, ఆ మహిళలే శానిటరీ ప్యాడ్లను ఉత్పత్తి చేస్తున్నారని, మూడు నెలల్లోనే 40వేల ప్యాడ్లను తయారు చేశారని ప్రధాని మహిళలను ప్రశంసించారని తెలిపారు.

59వ డివిజన్‌లో బీజేపీ శ్రేణులు మన్‌కీబాత్ వీక్షించారు. పెద్ది లావణ్య, రెడ్డేడ్డి శ్రీనివాస్, వెస్ట్ జోన్ కన్వీనర్ జాడి బాల్‌రెడ్డి, నేరెళ్ల ధనలక్ష్మి, దయ్యాల కరుణాకర్, రాగి సత్యనారాయణ, వోల్లెం సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ కార్యదర్శిగా కృష్ణారెడ్డి



కృష్ణారెడ్డికి నియామక పత్రం అందిస్తున్న డీసీసీ అధ్యక్షుడు

కరీంనగర్ కార్పొరేషన్: జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా తీగలగుట్టపల్లికి చెందిన మూల కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఆదివారం డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

ఇన్‌చార్జీలుగా పీసీసీ ఉపాధ్యక్షులు

కరీంనగర్ కార్పొరేషన్: పార్లమెంట్ నియోజకవర్గాలకు పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కోటాలో ఇన్‌చార్జీలను నియమిస్తూ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా పీసీసీ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఖాజాఫక్రుద్దీన్, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, ఆడం రాజ్ నియమితులయ్యారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా పీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు మల్లాది రాంరెడ్డి, రాజేశ్ కాశిపాక, రహమత్ హుస్సేన్‌ను నియమించారు.

దివ్యాంగులకు ఉచిత శిక్షణ



శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన షాహిద్

గన్నేరువరం: యూత్ 4 ఫౌండేషన్ సంస్థ సహకారంతో దివ్యాంగులకు జిల్లాలోని గన్నేరువరం, తిమ్మాపూర్, చిగురుమామిడి, సైదాపూర్, రామడుగు, చొప్పదండి, మానకొండూర్, కొత్తపల్లి మండలాల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మొహమ్మద్ షాహిద్ తెలిపారు. ఈ సందర్భంగా గన్నేరువరంలో దివ్యాంగుల ఉపాధి శిక్షణకేంద్రాన్ని ఆదివారం సందర్శించారు. కంప్యూటర్, టైలరింగ్, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, బ్యూటిషీయన్ తదితర కోర్సుల్లో 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసిన దివ్యాంగులకు సర్టిఫికెట్లు అందస్తారని, దివ్యాంగులు ఈ కోర్సుల్లో శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. దరఖాస్తుల కోసం యూత్ 4 ఫౌండేషన్ శిక్షణ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. గన్నేరువరం, తిమ్మాపూర్, చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు దివ్యాంగులు 9281152803, అలాగే రామడుగు, చొప్పదండి, మానకొండూర్, కొత్తపల్లి మండలాలకు చెందిన వారు 9281152806 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు

చిగురుమామిడి: ఇందుర్తిలో 1988–89 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం జెడ్పీ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు వెంకటయ్య, నరహరి, లక్ష్మణాచార్యులు, శివప్రసాద్, సుధాకర్, కనుకయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండీ రఫీక్ హుస్సేన్, బైరెడ్డి మల్లారెడ్డి, చింతపూల రాము, వేముల రాము, ఐలయ్య, పున్నం కనుకయ్య, ఉల్లి చంద్రమౌళి, ఎన్నం రాజిరెడ్డిబ, విజయలక్ష్మి, భూలక్ష్మి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వారాహి హోమం



పాల్గొన్న మాజీ మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ కల్చరల్: శ్రీశ్రీబాలత్రిపుర సుందరి శక్తి పీఠం ఆధ్వర్యంలో ఆదివారం దేవుళ్లపురికాలనీలోని వారాహి త్రిశక్తి ఆలయంలో శ్రీవారాహి హోమం నిర్వహించారు. మాజీ మేయర్ వై.సునీల్‌రావు పాల్గొనగా.. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. శివకుమార్‌శర్మ, రాజిరెడ్డి, రాజ్ ప్రభాకర్, రఘు తదితరులున్నారు.

సీతారామ కల్యాణ మండపానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న చైర్మన్

కరీంనగర్ కల్చరల్: భగత్‌నగర్‌లోని జెడ్పీ క్వార్టర్స్‌లో వేంకటేశ్వర, అయ్యప్ప, శివ, ఆంజనేయస్వామి ఆలయాల ఆవరణలో దాతల సహకారంతో నిర్మించే సీతారామ కల్యాణ మండపానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఆలయ చైర్మన్ వై.అనిల్‌కుమార్, ఈవో కొన్న కాంతారెడ్డి, ధర్మకర్తలు సత్యనారాయణ, ఆనందరెడ్డి, కవిత, శ్రీనివాస్, కృష్ణ, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లు కూల్చివేయాలని నోటీసు

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలో శిథిలావస్థకు చేరిన పురాతన ఇళ్లను కూల్చివేయాలని నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నోటీసులు జారీ చేస్తోంది. వర్షాకాలం ప్రమాదకరంగా మారిన పురాతన ఇళ్ల వల్ల ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు చేపడుతోంది. ఇందులో భాగంగా నగరంలోని శాస్త్రీరోడ్ మార్వాడి వీధిలోని ఇంటిని(4–2–85) కూల్చివేసేందుకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఇంటి యజమాని నాగమల్ల మధుసూదన్‌కు నోటీసు ఇచ్చారు. వారం రోజుల్లో పురాతన ఇంటిని కూల్చివేయాలని, లేదంటే నగరపాలక సంస్థ స్వయంగా కూల్చివేస్తుందని అందులో పేర్కొన్నారు.

'పునర్విభజనతో సంబంధం లేదు'

కరీంనగర్ కార్పొరేషన్: నగరపాలక సంస్థలోని డివిజన్ల పునర్విభజనతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని డీసీసీ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్‌కుమార్ అన్నారు. ఆదివారం నగరంలోని డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డివిజన్ల పునర్విభజనపై బీఆర్‌ఎస్, బీజేపీలు నాటకాలాడుతున్నాయని విమర్శించారు.

కంటి అద్దాలు పంపిణీ

రామడుగు: వెలిచాలలో ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పలువురికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. రాజరాజేశ్వర వైద్యశాల ఆధ్వర్యంలో కంటివైద్య శిబిరం నిర్వహించారు. కంటి అద్దాలు అవసరం ఉన్నవారికి వైద్యురాలు డాక్టర్ శిరీషతో కలిసి ఎమ్మెల్యే అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తప్పకుండా కంటి పరీక్షలు చేసుకుని కంటి చూపును కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, నాయకులు పాల్గొన్నారు.

భగవద్గీతపై ప్రచారం

చిగురుమామిడి: మండల కేంద్రంలో హుజూరాబాద్ కమిటీ సభ్యులు భగవద్గీత, అనుబంధ గ్రంథాలపై ప్రచారం నిర్వహించారు. జూలై 10న గురు పౌర్ణమి సందర్భంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సతీశ్‌చారి, గోపికృష్ణ, హుజూరాబాద్ కమిటీ సభ్యులు ప్రియాంక, అద్వితీయ, జ్యోతి, సరిత, తిరుపతి, రాహుల్, శ్రావణ్, సంతోష్, కుమారస్వామి, రాధిక, నరేశ్, పాల్గొన్నారు.

రేపు అభినందన సభ

శంకరపట్నం: విశ్వకర్మ పితామహుడు రసమల్ల పున్నమాచార్యులకు జూలై 1న వరంగల్‌లో అభినందన సభ నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు తాటికొండ సదానందం తెలిపారు. వరంగల్ భద్రకాళి ఆలయం ఎదురుగా కీర్తి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే అభినందన సభకు మండలంలోని విశ్వబ్రాహ్మణులు తరలిరావాలని కోరారు.

టీఎన్జీవోల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హర్మిందర్‌సింగ్



హర్మిందర్‌సింగ్‌ను సన్మానించిన జగదీశ్వర్, శ్రీనివాస్

కరీంనగర్ అర్బన్: టీఎన్జీవోల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సర్దార్ హర్మిందర్‌సింగ్‌ను ఏకగ్రీవంగా నియమించారు. కరీంనగర్‌కు చెందిన హర్మిందర్ టౌన్ అధ్యక్షుడిగా, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా క్రియాశీలక పాత్ర పోషించారు. సేవలను మెచ్చిన రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర కార్యదర్శిగా నియమించగా.. ఆదివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్, టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళిచరణ్‌గౌడ్ హర్మిందర్ సింగ్‌ను సన్మానించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మేన్నేని సందీప్‌రావును నియమించారు.

విద్యార్థులకు పురస్కారాలు



కరీంనగర్: జిల్లాలో ఇంటర్, పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా మేదరి మహేంద్ర సంఘం, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రమేశ్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించారు. జిల్లా మహేంద్ర సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సంఘం నాయకులు విద్యార్థులను శాలువాలతో సత్కరించి నగదు పురస్కారాన్ని అందించారు. మేదరి మహేంద్ర విద్యార్థులు చదువులో రాణిస్తూ తల్లిదండ్రుల పేర్లను నిలబెట్టాలని కోరారు. మేదర్ మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోర్రిగల శ్రీనివాస్, కోశాధికారి కోన రాజశేఖర్, ఉమ, సంఘం జిల్లా అధ్యక్షులు మదురై రవీందర్, ఏకుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



రామడుగు: బోనాలతో మహిళలు



గర్రెపల్లిలో..

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో ఆదివారం పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి మొక్కలు చెల్లించుకున్నారు. బైండ్ల పూజారులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

సైదాపూర్: గర్రెపల్లిలో ఆదివారం గ్రామస్తులు అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు జరుపుకున్నారు. మోకిడి తిరుపతి, చల్లూరి కుమారస్వామి, మోకిడి శ్రీనివాస్, తిప్పిరిశెట్టి మహేశ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది వడ్లకొండ రవికుమార్‌రెడ్డి, లింగమూర్తి, దోకిడి తిరుపతి, తిప్పిరిశెట్టి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

జమ్మికుంట: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జమ్మికుంట టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలు కావటి స్వరూపరాణి ఉద్యోగ విరమణ సన్మానం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి అవినాశ్ మాట్లాడారు. చెన్నబోయిన బాబాయ్య, కొండపాక తిరుపతి, బాషబోయిన ఐలయ్య, కొడిగూటి తిరుపతి, బినవేన అయిలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండు గేదెలు అపహరణ

శంకరపట్నం: మొలంగూర్‌లో ఓ రైతుకు చెందిన రెండు గేదెలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన చిరుత ప్రవీణ్ అనే రైతు గురువారం రాత్రి తన పొలం వద్ద గేదెలు కట్టివేశాడు. ఆదివారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లిన ప్రవీణ్‌కు గేదెలు కనిపించకపోవడంతో కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వీటి రూ.1లక్షా50వేల విలువ ఉంటుందని ప్రవీణ్ తెలిపాడు.

దిష్టిబొమ్మ దహనం

జమ్మికుంట: పట్టణంలోని గాంధీచౌక్‌లో ఎన్‌ఎస్‌యూఐ హుజూరాబాద్ నియోజకవర్గ నాయకుడు మహమ్మద్ జియాఉల్ అలీ ఆధ్వర్యంలో ఆర్‌ఎస్‌ఎస్ జనరల్ సెక్రటరీ హోసబాలే దిష్టిబొమ్మను దహనం చేశారు.

నేడు పౌర హక్కుల దినోత్సవం

శంకరపట్నం: కన్నాపూర్‌లో సోమవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించనున్నట్లు అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడ్పుల సతీశ్ తెలిపారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, అంబేడ్కర్‌వాదులు హాజరు కానున్నట్లు తెలిపారు.